


Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం


సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక




గురువారం 07-05-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 326 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## జలంధర్, అమృత్‌సర్‌లో వరుస పేలుళ్లు

### అప్రమత్తమైన భద్రతా దళాలు


2 లో

**న్యూస్ డెస్క్, 06 మే (ఇది కద నిజం):** వరస పేలుళు పంజాబ్ రాష్ట్రాన్ని వణికించాయి. జలంధర్‌లోని బీఎస్ఎఫ్ ప్రధాన కార్యాలయం, అమృత్‌సర్‌లోని ఆర్మీ క్యాంప్ సమీపంలో ఈ పేలుళ్లు చోటుచేసుకోవడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ప్రాథమిక సమాచారం ప్రకారం..స్వల్ప వ్యవధిలోనే ఈ రెండు పేలుళ్లు జరిగాయి. జలంధర్‌లోని బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ప్రధాన కార్యాలయం వెలుపల మొదటి పేలుడు సంభవించింది.

## విజయ్ పట్టాభిషేకానికి అడ్డంకిగా మెజారిటీ

### షాకిచ్చిన వామపక్షాలు

**న్యూస్ డెస్క్, 06 మే (ఇది కద నిజం):** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకున్నప్పటికీ, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మేజిక్ ఫిగర్ 118 సాధించడంలో 'తమిళగ వెట్రి కళగం' అధినేత విజయ్‌కు అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ మద్దతు కూడగట్టినా ప్రభుత్వ ఏర్పాటుకు ఇంకా ఆరుగురు ఎమ్మెల్యేల మద్దతు కావలసి ఉంది. అయితే.. తాజాగా వామపక్షాల నుంచి ఊహించని షాక్ తగిలింది. మద్దతు ఇచ్చేందుకు వారు నిరాకరించడంతో నేడు జరగాల్సిన విజయ్ ప్రమాణ స్వీకారంపై నీలినీడలు కమ్ముకున్నాయి.


2 లో

## మమతా బెనర్జీకి బిగ్ షాక్

### బెంగాల్ కొత్త అసెంబ్లీ ఏర్పాటుకు ఈసీ నోటిఫికేషన్




2 లో

**న్యూస్ డెస్క్, 06 మే (ఇది కద నిజం):** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కీలక పరిణామం చోటు చేసుకుంది. సీఎం మమతా బెనర్జీ తన పదవికి రాజీనామా చేయడానికి నిరాకరించడంతో రాజకీయం వేడెక్కింది. ఈ క్రమంలో బెంగాల్ కొత్త అసెంబ్లీ ఏర్పాటుకు ఈసీ నోటిఫికేషన్ విడుదల చేసింది.రాష్ట్రంలో నూతన శాసనసభ ఏర్పాటుకు భారత ఎన్నికల సంఘం బుధవారం అధికారిక నోటిఫికేషన్ జారీ చేసింది.

## ఏపీకి కేంద్రం నుంచి మరోసారి భారీగా నిధులు

**న్యూస్ డెస్క్, 06 మే (ఇది కద నిజం):** కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు రెండేళ్ల తర్వాత జేజేఎం (జలజీవన్ మిషన్) కింద నిధులు విడుదల చేసింది. 2026-27 సంవత్సరానికి తొలివిడతగా రూ.2,631.07 కోట్లు కేటాయించారు. గత ప్రభుత్వ హయాంలో జేజేఎం పథకానికి సంబంధించి రాష్ట్ర వాటా నిధులు ఇవ్వలేదు.. దీంతో కేంద్రం నిధులు విడుదల చేయలేదు. మొత్తం రూ.22వేల కోట్ల అంచనాతో ప్రాజెక్టు ప్లాన్ చేయగా.. గత ప్రభుత్వం రూ.5వేల కోట్లు వెచ్చింది.. కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా చెల్లించలేదు. 2022 నుంచి 2024 మధ్య జేజేఎం పనులు నిలిచిపోగా.. కేంద్రం కూడా రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులిస్తేనే తమ వాటా నిధులు విడుదల చేస్తామని చెప్పింది. దీంతో 2024 మార్చితో జలజీవన్ మిషన్ ప్రాజెక్ట్ గడువు ముగిసింది.


2 లో

కేంద్రం జేజేఎం ప్రాజెక్టు గడువును పొడిగిస్తుందని తెలియడంతో కూటమి ప్రభుత్వం రాష్ట్రా వాటా కింద నిధులు సమీకరించడం ప్రారంభించింది. గడువు పెంపుపై కేంద్రంతో సంప్రదింపులు చేశారు. ముందు 2025 మార్చి వరకు గడువు పెంచగా.. తాజాగా 2028 వరకు గడువును పెంచారు. గతేడాది జులైలో వివిధ ఆర్థిక సంస్థల నుంచి నిధుల్ని సేకరణ ప్రయత్నాలు ప్రారంభించారు. రూ.8,500 కోర్టు నాబార్డు ద్వారా వచ్చాయి.. మరో రూ.5వేల కోట్లను సేకరించే పనిలో ఉంది. ప్రభుత్వం రాష్ట్రంలోని గ్రామాల్లో అందరికీ రక్షిత తాగునీటిని 2028 డిసెంబరు నాటికి అందించాలని భావిస్తోంది.

## రేషన్ కార్డుదారులకు తీపికబురు ఇకపై షాపుల్లో జొన్నల పంపిణీ!



2 లో

**న్యూస్ డెస్క్, 06 మే (ఇది కద నిజం):** ప్రజా పంపిణీ వ్యవస్థ లో తెలంగాణ సర్కార్ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. రేషన్ కార్డుదారులకు బియ్యంతో పాటు పౌష్టికాహారమైన జొన్నలను కూడా పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అందుకు సంబంధించి ప్రభుత్వం ప్రాథమిక కసరత్తును వేగవంతం చేసింది. రాష్ట్ర మార్క్‌ఫెడ్ ద్వారా సేకరించిన జొన్నలు, మొక్కజొన్నలను రేషన్ షాపుల ద్వారా ప్రజలకు నేరుగా అందుబాటులోకి తేవాలని అధికారులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారం అందించడంలో భాగంగా జొన్నలను వినియోగించాలని భట్టి సూచించారు.

# తెలంగాణ బీజేపీలో ప్రక్షాళన

## 'టైంపాస్' నేతలకు అధిష్టానం చెక్!

- కేడర్‌కే కీలక బాధ్యతలు
- బన్సల్-యాదవ్ వ్యూహాలు
- గ్రూప్ రాజకీయాలకు గుడ్‌బై
- పనితీరు ఆధారంగా పదవులు
- సోషల్ మీడియా నేతలపై నజర్
- స్థానిక ఎన్నికలపై టార్గెట్
- మోడీ పథకాల ప్రచారం
- భారీ సభకు ఏర్పాట్లు
- అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై అటాక్



**న్యూస్ డెస్క్, 06 మే (ఇది కద నిజం):** బెంగాల్‌లో అధికారంలోకి రావడంతో కమలనాథులు తెలంగాణపై గురి పెట్టారు. ఈసారి ఎలాగైన ఇక్కడ పాగా వేసి అధికారం దక్కించుకునేందుకు కాషాయ పెద్దలు ప్లాన్‌చేస్తున్నట్లు తెలుస్తోంది. కమ్యూనిస్టు కోటా, దీదీ పాలనకు బ్రేక్ వేసిన కమలం పార్టీ పెద్దలు.. తెలంగాణలో అధికారం చేపట్టడం పెద్ద కష్టమేమీ కాదనే అంచనాకు వచ్చినట్టు తెలుస్తున్నది. ముందుగా పార్టీకి నిజమైన సేవలందించే వారిని గుర్తించి వారికే పార్టీ కార్యక్రమాల బాధ్యతలను అప్పగిస్తారని తెలుస్తోంది. తర్వాత టైంపాస్ నేతలు ఎవరో తేల్చి వారి ఆటలు సాగకుండా కత్తెర వేసేందుకు సిద్ధమైతున్నారు. బెంగాల్?ఎన్నికల బాధ్యతలు సీనియర్ నేతలైన సునీల్ బన్సల్, కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్‌కు అప్పగించారు. వారు తమ రాజకీయ చాణక్యంతో ఎవరు ఊహించని విధంగా దేశంలోని పార్టీలు నివ్వెరపోయేలా ఎన్నికలు ఫలితాలు సాధించి హైకమాండ్ చేత మన్ననలు పొందారు. దీంతో అగ్రనాయకత్వం తెలంగాణలో అధికారం చేపట్టేందుకు అనుసరించాల్సిన వ్యూహాలు సైతం వారిద్దరికే అప్పగిస్తారని ఓ బీజేపీ ఎంపీ వెల్లడించారు.

టైంపాస్ బ్యాచ్‌కు చెక్..

వారిద్దరూ ఇక్కడ రెండు రోజులు మకాం వేసి పార్టీకి నిజంగా సేవలందించే నేతల జాబితాను సిద్ధం చేసి హైకమాండ్‌కు అందజేయనున్నట్లు సమాచారం. ఇప్పటివరకు రాష్ట్ర పార్టీలో సోకాల్డ్ లీడర్లు తప్ప నిజంగా పార్టీ కోసం శ్రమించే వారు లేరని హైకమాండ్ తెలుసు. కానీ, ఇప్పటికిప్పుడు వారిని దూరం పెడితే కొత్త సమస్యలు వస్తాయని మౌనంగా ఉన్నట్టు సమాచారం.

మిగతాది 2 లో..

## బీజేపీలో గెలిచిన వారంతా 'చొరబాటుదారులే'

### రాహుల్ గాంధీ సంచలన ట్వీట్!


2 లో

## వడ్ల కొనుగోలులో నిర్లక్ష్యం ఎందుకు..?

### రేవంత్ సర్కార్‌పై బండి సంజయ్ ఆగ్రహం


2 లో

# తెలంగాణ బీజేపీలో ప్రక్షాళన.. 'టైంపాస్' నేతలకు అధిష్టానం చెక్!



న్యూస్ డెస్క్, 06 మే (ఇది కద నిజం): బెంగాల్‌లో అధికారంలోకి రావడంతో కమలనాథులు తెలంగాణపై గురి పెట్టారు. ఈసారి ఎలాగైన ఇక్కడ పాగా వేసి అధికారం దక్కించుకునేందుకు కాషాయ పెద్దలు ప్లాన్‌చేస్తున్నట్లు తెలుస్తోంది. కమ్యూనిస్టు కోటా, దీదీ పాలనకు బ్రేక్ వేసిన కమలం పార్టీ పెద్దలు.. తెలంగాణలో అధికారం చేపట్టడం పెద్ద కష్టమేమీ కాదనే అంచనాకు వచ్చినట్టు తెలుస్తున్నది. ముందుగా పార్టీకి నిజమైన సేవలందించే వారిని గుర్తించి వారికే పార్టీ కార్యక్రమాల బాధ్యతలను అప్పగిస్తారని తెలుస్తోంది. తర్వాత టైంపాస్ నేతలు ఎవరో తేల్చి వారి ఆటలు సాగకుండా కత్తెర వేసేందుకు సిద్ధమైతున్నారు. బెంగాల్?ఎన్నికల బాధ్యతలు సీనియర్?నేతలైన సునీల్ బన్సల్, కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్‌కు అప్పగించారు. వారు తమ రాజకీయ చాణక్యంతో ఎవరు ఊహించని విధంగా దేశంలోని పార్టీలు నివ్వెరపోయేలా ఎన్నికలు ఫలితాలు సాధించి హైకమాండ్ చేత మన్ననలు పొందారు. దీంతో అగ్రనాయకత్వం తెలంగాణలో అధికారం చేపట్టేందుకు అనుసరించాల్సిన వ్యూహాలు సైతం వారిద్దరికే అప్పగిస్తారని ఓ బీజేపీ ఎంపీ వెల్లడించారు.

టైంపాస్ బ్యాచ్‌కు చెక్..

వారిద్దరూ ఇక్కడ రెండు రోజులు మకాం వేసి పార్టీకి నిజంగా సేవలందించే నేతల జాబితాను సిద్ధం చేసి హైకమాండ్‌కు అందజేయనున్నట్లు సమాచారం. ఇప్పటివరకు రాష్ట్ర పార్టీలో సోకాల్డ్ లీడర్లు తప్ప నిజంగా పార్టీ కోసం శ్రమించే వారు లేరని హైకమాండ్ తెలుసు. కానీ, ఇప్పటికిప్పుడు వారిని దూరం పెడితే కొత్త సమస్యలు వస్తాయని మౌనంగా ఉన్నట్టు సమాచారం. 5 రాష్ట్రాల ఫలితాల తర్వాత కాషాయ జెండా మోసే వారికే ప్రాధాన్యత ఇస్తారని.. సోషల్ మీడియాలో ప్రచారం చేసుకునే వారికి తగిన గుణపాఠం చెప్పాలని నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర కార్యాలయంలో నేతలు చర్చించుకుంటున్నారు. ఇక నుంచి పార్టీని బలోపేతం చేసే వారికే పదవులు, నియోజకవర్గాల బాధ్యతలు ఉంటాయని, పార్టీ పేరు చెప్పుకుని టైంపాస్ చేసేవారికి చెక్ పెట్టనున్నట్టు టాక్ వినిపిస్తోంది. తెలంగాణలో పార్టీ గెలిచే అవకాశాలు ఉన్నా నేతల మధ్య సఖ్యత లేక స్థానిక ఎన్నికల్లో కూడా ఆశించిన ఫలితాలు సాధించడంలో విఫలం చెందారనే భావన ఢిల్లీ పెద్దల్లో ఉన్నది. రాష్ట్రంలో అధికారం చేపట్టడం కోసం.. కాంగ్రెస్, బీఆర్ఎస్ అంతు చూసేందుకు స్వయంగా అగ్రనేతలే నడుం బిగిస్తున్నట్లు పార్టీ సీనియర్ల అంతర్గత సంభాషణలో తెలిసింది. గత గ్రేటర్ ఎన్నికల బాధ్యతలు భూపేంద్ర యాదవ్‌కు ఇవ్వడంతో స్థానిక నేతలను పక్కకు పెట్టి తన రాజకీయ అనుభవంతో బలమైన అభ్యర్థులకు టికెట్లు పంపిణీ చేశారు. నాడు అధికార బీఆర్ఎస్‌తో సమానంగా బీజేపీ అభ్యర్థులను గెలిపించి పార్టీ దృష్టిలో రాజకీయ చాణ్యకుడిగా ఆయన పేరు తెచ్చుకున్నారు.


గ్రూపులు కట్టే నేతలపై చర్యలు

పార్టీలో తమదే ఆధిపత్యం ఉండాలని గ్రూపులు కట్టే నేతలకు చెక్?పెట్టేందుకు పార్టీ సీనియర్లు వ్యూహాలు రచిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుంటే పార్టీపై నిందలు వేయకుండా, కేడర్‌ను తప్పిదారి పట్టించకుండా జాగ్రత్తలు తీసుకోనున్నారు. ఒక నేతకు ఉన్నత పదవి కట్టబెడితే అతనికి ఆ పదవి అప్పగించవద్దని చెప్పే నేతలే పార్టీలో ఎక్కువైనట్లు పార్టీ గుర్తించింది. వీరంతా పార్టీ కోసం శ్రమించాల్సిన విషయాలు పక్కకు పెట్టి ఇతరుల మీద తప్పుడు ప్రచారం చేయడం తప్ప మరొకటి లేదు. వారికి సాధ్యమైనంత వరకు జిల్లాలకు సంబంధించిన బాధ్యతలు అప్పగించనున్నారు. అక్కడ వారు మెరుగైన ఫలితాలు తీసుకొస్తే కొంత ప్రాధాన్యత ఇస్తారు. అదే పాత విధానాలు పాటిస్తే అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్ల నిరాకరణ తప్పదు. త్వరలో జరిగే గ్రేటర్?ఎన్నికలతో పాటు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు కైవసం చేసుకునేలా కష్టపడి పనిచేసి వారికే కీలక పదవులు కట్టబెట్టే చాన్స్?ఉందని పార్టీలో టాక్?వినిపిస్తోంది.

మోడీ పథకాలపై ఇప్పటి నుంచే ప్రచారం..

కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఇప్పటివరకు ఇచ్చిన పథకాలు, కేటాయించిన నిధులపై ప్రజలకు వివరించేందుకు ప్రయత్నాలు చేయనున్నారు. ప్రస్తుతం పల్లెలు కేంద్రం ఇచ్చే నిధులతో ముందుకు సాగుతున్నాయి. వీటి గురించి ప్రజలకు పెద్దగా తెలియదు. వాటిని ప్రతి గ్రామంలో సభ ఏర్పాటు చేసి చెబితే పార్టీ వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా తామే ఇచ్చామని, కేంద్రం ఇవ్వడం లేదని ప్రచారం చేసి పార్టీని ఎదగకుండా కుట్రలు చేస్తున్నారనే విషయాలు ఇంటింటికీ తిరిగి చెప్పేలా పార్టీ కసరత్తు చేయనుంది. ఈనెల 10న జరిగే మోడీ బహిరంగ సభకు ఎవరు పెద్ద సంఖ్యలో జనాలను తరలిస్తారో వారికే పార్టీ పెద్దపీట వేస్తుందని తెలుస్తోంది. ఈ సభను కనీవిని ఎరుగని రీతిలో నిర్వహించి ఇప్పటినుంచే అసెంబ్లీ ఎన్నికలకు సమరం శంఖం పూరించనున్నారు. ఇక అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష నేతలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తామని బీజేపీ ఎమ్మెల్యేలు చెప్పారు.

## ఏపీకి కేంద్రం నుంచి మరోసారి భారీగా నిధులు
## రెండేళ్ల తర్వాత జేజేఎం ఫండ్స్ విడుదల



న్యూస్ డెస్క్, 06 మే (ఇది కద నిజం): కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు రెండేళ్ల తర్వాత జేజేఎం (జలజీవన్ మిషన్) కింద నిధులు విడుదల చేసింది. 2026-27 సంవత్సరానికి తొలివిడతగా రూ.2,631.07 కోట్లు కేటాయించారు. గత ప్రభుత్వ హయాంలో జేజేఎం పథకానికి సంబంధించి రాష్ట్ర వాటా నిధులు ఇవ్వలేదు.. దీంతో కేంద్రం నిధులు విడుదల చేయలేదు. మొత్తం రూ.22వేల కోట్ల అంచనాతో ప్రాజెక్టు ప్లాన్ చేయగా.. గత ప్రభుత్వం రూ.5వేల కోట్లు వెచ్చింది.. కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా చెల్లించలేదు. 2022 నుంచి 2024 మధ్య జేజేఎం పనులు నిలిచిపోగా.. కేంద్రం కూడా రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులిస్తేనే తమ వాటా నిధులు విడుదల చేస్తామని చెప్పింది. దీంతో 2024 మార్చితో జలజీవన్ మిషన్ ప్రాజెక్ట్ గడువు ముగిసింది.

కేంద్రం జేజేఎం ప్రాజెక్టు గడువును పొడిగిస్తుందని తెలియడంతో కూటమి ప్రభుత్వం రాష్ట్ర వాటా కింద నిధులు సమీకరించడం ప్రారంభించింది. గడువు పెంపుపై కేంద్రంతో సంప్రదింపులు చేశారు. ముందు 2025 మార్చి వరకు గడువు పెంచగా.. తాజాగా 2028 వరకు గడువును పెంచారు. గతేడాది జులైలో వివిధ ఆర్థిక సంస్థల నుంచి నిధుల్ని సేకరణ ప్రయత్నాలు ప్రారంభించారు. రూ.8,500 కోర్టు నాబార్డు ద్వారా వచ్చాయి.. మరో రూ.5వేల కోట్లను సేకరించే పనిలో ఉంది. ప్రభుత్వం రాష్ట్రంలోని గ్రామాల్లో అందరికీ రక్షిత తాగునీటిని 2028 డిసెంబరు నాటికి అందించాలని భావిస్తోంది.

ఇప్పుడు కేంద్రం రాష్ట్రానికి సంబంధించిన జలజీవన్ మిషన్ కింద తొలి విడతగా 2026-27 సంవత్సరానికి రూ.2,631.07 కోట్లు కేటాయించింది. కేంద్రం ఇచ్చి ఈ నిధులకు అంతే మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం వాటాగా సమకూర్చాల్సి ఉంటుంది. త్వరలోనే పెండింగ్ పనులు రూ.5,262.14 కోట్లతో మళ్లీ మొదలుకానుండగా.. వచ్చే రెండున్నరేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా రూ.22వేల కోట్ల విలువైన పనులు పూర్తి చేయాలని భావిస్తున్నారు. కేంద్రం గ్రామాల్లో ఇంటింటికీ కుళాయిల ద్వారా రక్షిత తాగునీరు అందించేందుకు జలజీవన్ మిషన్ (జేజేఎం) పథకాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం జలజీవన్ మిషన్‌ను తిరిగి గాడిలో పెట్టి గ్రామాల్లో ఇంటింటికీ తాగునీరు అందించే పనిలో ఉంది.

## బీజేపీలో గెలిచిన వారంతా 'చౌరబాటుదారులే'.. రాహుల్ గాంధీ సంచలన ట్వీట్!

న్యూస్ డెస్క్, 06 మే (ఇది కద నిజం): కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పై ఘాటు విమర్శలు చేస్తూ సంచలన ట్వీట్ చేశారు. ఎన్నికల్లో ఓట్ల చోరీ ద్వారానే బీజేపీ ఎంపీలు గెలుస్తున్నారని, ఆఖరికి ప్రభుత్వాలను కూడా అలాగే దొంగిలిస్తున్నారని ఆయన ఆరోపించారు. లోక్‌సభలోని 240 మంది బీజేపీ ఎంపీలలో ప్రతి ఆరుగురిలో ఒకరు ఓట్ల అక్రమాల ద్వారానే విజయం సాధించారని రాహుల్ విశ్లేషించారు. అటువంటి వారిని బీజేపీ భాషలోనే "అక్రమ చౌరబాటుదారులు" అని పిలవాలా? అంటూ ఆయన సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు.

హర్యానాలో కూడా మొత్తం ప్రభుత్వం చొరబాటుదారులదేనని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. రాజ్యాంగబద్ధమైన సంస్థలన్నీ బీజేపీ జేబులో ఉన్నాయని, ఓటర్ల జాబితాలను తారుమారు చేస్తూ ఎన్నికల ప్రక్రియను "రిమోట్ కంట్రోల్" ద్వారా నడిపిస్తున్నారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. నిజాన్ని చూసి బీజేపీ భయపడుతోందని, ఒకవేళ దేశంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగితే ఆ పార్టీకి కనీసం 140 సీట్లు కూడా రావని రాహుల్ జోస్యం చెప్పారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను తన ఆధీనంలోకి తీసుకుని బీజేపీ అక్రమాలకు పాల్పడుతోందని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ బీజేపీని దుయ్యబట్టారు.

## వడ్ల కొనుగోలులో నిర్లక్ష్యం ఎందుకు..? రేవంత్ సర్కార్‌పై బండి సంజయ్ ఆగ్రహం



న్యూస్ డెస్క్, 06 మే (ఇది కద నిజం): అకాల వర్షాలు, ఈదురు గాలులతో రాష్ట్రంలో చాలాచోట్ల వడ్లు కొట్టుకుపోతున్నా ప్రభుత్వంలో చలనం లేదని, రైతుల కన్నీళ్లకు బాధ్యులెవరని కేంద్ర బండి సంజయ్ ప్రశ్నించారు. ఇవాళ ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కోనుగోళ్లు లేక రైతులు అరిగోస పడుతుంటే పట్టించుకోరా అని ఫైర్ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతుల ఆరుగాలం కష్టమంతా నీళ్లపాలవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి గింజ కొనుగోలుకు కేంద్రమే పైసలిస్తుంటే వాళ్లకు వచ్చిన ఇబ్బందేంటని ప్రశ్నించారు. సుతిలీతాడు, దబ్బడం, రవాణా ఛార్జీలు సహా అన్నీ కేంద్రమే చెల్లిస్తున్నది వాస్తవం కదా అని అన్నారు. వడ్లను కొనుగోలు చేసినందుకు కమీషన్ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రమే ఇస్తుందని తెలిపారు, అయినా వడ్ల కొనుగోలులో అంత నిర్లక్ష్యం ఎందుకని ధ్వజమెత్తారు.

రాష్ట్రంలో 90 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లకు గాను 16 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కూడా కొనలేని దుర్మార్గపు రాష్ట్ర ప్రభుత్వం ఇదేనని బండి సంజయ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీ పర్యటనలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేకపోవడం శోచనీయమని కామెంట్ చేశారు. రైతులు పడుతున్న కష్టాలను ప్రస్తావిస్తే ఎదురుదాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే యుద్ధ ప్రాతిపదికన వడ్ల కొనుగోళ్లను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. తడిసిన వడ్లను కూడా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాల్సిందేనని అన్నారు. నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలని, సీఎం సహా మంత్రులంతా యాసంగి వడ్ల కొనుగోళ్లపై దృష్టి పెట్టాలని బండి సంజయ్ అన్నారు.

## విజయ్ పట్టాభిషేకానికి అడ్డంకిగా మెజారిటీ.. షాకిచ్చిన వామపక్షాలు

మొదటి పేజీ తరువాయి

తిరస్కరించిన వామపక్షాలు

విజయ్ పార్టీకి ప్రస్తుతం 112 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంది. మెజారిటీకి కావాల్సిన మరో 6 స్థానాల కోసం విజయ్ వామపక్షాలను సంప్రదించారు. అయితే.. సీపీఐ, సీపీఎం పార్టీలు విజయ్‌కు మద్దతిచ్చేందుకు నిరాకరించాయి. తాము డీఎంకే నేతృత్వంలోని 'సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్'లోనే కొనసాగుతామని ఆ పార్టీల నేతలు స్పష్టం చేశారు. దీంతో విజయ్ శిబిరంలో ఆందోళన మొదలైంది. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన పూర్తిస్థాయి మెజారిటీ ఎమ్మెల్యేల మద్దతు పత్రాలు ప్రస్తుతం విజయ్ వద్ద లేకపోవడంతో, ఆయన గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను కలిశారు. సంపూర్ణ మెజారిటీ నిరూపించుకునేందుకు తనకు రెండు వారాల (14 రోజులు) సమయం కావాలని విజయ్ గవర్నర్‌ను కోరారు.

ప్రమాణ స్వీకారంపై సందిగ్ధత: వాస్తవానికి మే 7వ తేదీన ఉదయం 11:30 గంటలకు విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని పార్టీ శ్రేణులు భావించాయి. ఇందుకు ముహూర్తం కూడా ఫిక్స్ చేశారు. కానీ మద్దతు ఇచ్చే ఎమ్మెల్యేల సంఖ్యపై స్పష్టత లేకపోవడంతో గవర్నర్ ఇంకా గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. ఫలితంగా రేపటి కార్యక్రమంపై సందిగ్ధత నెలకొంది. మరోవైపు, ఏఐడీఎంకేతో కూడా టీవీకే చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. తమిళనాడులో దశాబ్దాల తర్వాత వస్తున్న ఈ మార్పులో, 'దళపతి' విజయ్ మ్యాజిక్ ఫిగర్‌ను ఎలా అందుకుంటారు? గవర్నర్ ఆయనకు అవకాశం ఇస్తారా? అన్నది ఇప్పుడు ఉత్కంఠగా మారింది.

## జలంధర్, అమృత్‌సర్‌లో వరుస పేలుళ్లు అప్రమత్తమైన భద్రతా దళాలు

న్యూస్ డెస్క్, 06 మే (ఇది కద నిజం): వరస పేలుళ్లు పంజాబ్ రాష్ట్రాన్ని వణికించాయి. జలంధర్‌లోని బీఎస్ఎఫ్ ప్రధాన కార్యాలయం, అమృత్‌సర్‌లోని ఆర్మీ క్యాంప్ సమీపంలో ఈ పేలుళ్లు చోటుచేసుకోవడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ప్రాథమిక సమాచారం ప్రకారం.. స్వల్ప వ్యవధిలోనే ఈ రెండు పేలుళ్లు జరిగాయి. జలంధర్‌లోని బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ప్రధాన కార్యాలయం వెలుపల మొదటి పేలుడు సంభవించింది. అనంతరం కొద్దిసేపటికే అమృత్‌సర్‌లోని ఆర్మీ క్యాంప్ పరిసర ప్రాంతంలో రెండో పేలుడు చోటుచేసుకుంది.

ఈక్రమంలోనే అత్యంత సున్నితమైన ఈ ప్రాంతాల్లో పేలుళ్లు జరగడంతో భారత భద్రతా దళాలు ఒక్కసారిగా అప్రమత్తమయ్యాయి. ఈ ఘటనల్లో జరిగిన ఆస్తి, ప్రాణ నష్టానికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. జంట పేలుళ్ల వెనుక ఉన్న శక్తులు ఎవరనే దానిపై కేంద్ర, రాష్ట్ర దర్యాప్తు సంస్థలు విచారణ ప్రారంభించాయి. ఘటన జరిగిన వెంటనే పంజాబ్ అంతటా హై అలర్ట్ ప్రకటించి సరిహద్దు ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరం చేశారు. పేలుళ్లు జరిగిన ప్రదేశాలను బట్టి చూస్తే, దేశ భద్రతా దళాలనే లక్ష్యంగా చేసుకున్నట్లుగా తెలుస్తోంది. బ్లాస్టల వెనుక ఉగ్ర కోణం ఉందా లేదా అనే అంశంపై ఎన్ఐఏ అధికారులు ఆరా తీస్తున్నారు.

## రేషన్ కార్డుదారులకు తీపికబురు.. ఇకపై షాపుల్లో జొన్నల పంపిణీ!




న్యూస్ డెస్క్, 06 మే (ఇది కద నిజం): ప్రజా పంపిణీ వ్యవస్థ లో తెలంగాణ సర్కార్ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. రేషన్ కార్డుదారులకు బియ్యంతో పాటు పౌష్టికాహారమైన జొన్నలను కూడా పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అందుకు సంబంధించి ప్రభుత్వం ప్రాథమిక కసరత్తును వేగవంతం చేసింది. రాష్ట్ర మార్క్‌ఫెడ్ ద్వారా సేకరించిన జొన్నలు, మొక్కజొన్నలను రేషన్ షాపుల ద్వారా ప్రజలకు నేరుగా అందుబాటులోకి తేవాలని అధికారులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారం అందించడంలో భాగంగా జొన్నలను వినియోగించాలని భట్టి సూచించారు. కేవలం అన్నం మాత్రమే కాకుండా, చిరుధాన్యాల వాడకాన్ని పెంచడం ద్వారా ప్రజల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. త్వరలోనే ఈ జొన్నల పంపిణీ విధానం అమల్లోకి రానుంది.

రైతులకు గిట్టుబాటు ధరపై కీలక నిర్ణయం..

రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సర్కారు, జొన్నలు, మొక్కజొన్నలకు మద్దతు ధర కల్పించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. మార్కెట్‌లో ధరలు తగ్గుతున్న నేపథ్యంలో, మొక్కజొన్నలతో పాటు జొన్నలను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కేబినెట్ సబ్ కమిటీ తీర్మానించింది. కేంద్ర ప్రభుత్వం నుంచి మద్దతు లేకపోయినప్పటికీ, రాష్ట్ర నిధులతోనే ఈ సేకరణ ప్రక్రియను చేపట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. యాసంగి సీజన్‌లో పండించిన పంటను కొనుగోలు చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు.

## రూ. 2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం 39 వేల మందికి ఉద్యోగాలు.!




న్యూస్ డెస్క్, 06 మే (ఇది కద నిజం): రాష్ట్రంలో రూ. 2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. దీంతో 39 వేల మందికి ఉద్యోగవకాశాలు లభించనున్నాయి. అలాగే విశాఖలో రూ. లక్ష కోట్లతో రిలయన్స్ డేటా సెంటర్ ఏర్పాటుకు ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతేకాదు శ్రీసత్యసాయి జిల్లాలో రూ. 51 వేల కోట్లతో సోలార్ పవన్ ప్లాంట్ ఏర్పాటుకు పచ్చజెండా ఊపింది. కడపలో రూ. 12 వేల కోట్లతో అదానీ హైడ్రో ఎనర్జీ స్టోరేజ్‌కు ఏర్పాట్లు చేయనుంది. అటు తిరుపతిలో రూ. 2500 కోట్లతో రాయల్ ఎన్ ఫీల్డ్ బైకుల తయారీ పరిశ్రమకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతిలో 17వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చర్చించి పెట్టుబడులపై నిర్ణయం తీసుకున్నారు.

# మమతా బెనర్జీకి బిగ్ షాక్

## బెంగాల్ కొత్త అసెంబ్లీ ఏర్పాటుకు ఈసీ నోటిఫికేషన్




న్యూస్ డెస్క్, 06 మే (ఇది కద నిజం): పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కీలక పరిణామం చోటు చేసుకుంది. సీఎం మమతా బెనర్జీ తన పదవికి రాజీనామా చేయడానికి నిరాకరించడంతో రాజకీయం వేడెక్కింది. ఈ క్రమంలో బెంగాల్ కొత్త అసెంబ్లీ ఏర్పాటుకు ఈసీ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్రంలో నూతన శాసనసభ ఏర్పాటుకు భారత ఎన్నికల సంఘం బుధవారం అధికారిక నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నోటిఫికేషన్‌ను ఎన్నికల అధికారులు పశ్చిమ బెంగాల్ గవర్నర్ కు పంపారు. దీని ద్వారా రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ అధికారికంగా ముగిసినట్లయింది. రాజ్యాంగబద్ధంగా కొత్త ప్రభుత్వం కొలువుదీరడానికి ఈ 'కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ న్యూ అసెంబ్లీ' నోటిఫికేషన్ అత్యంత కీలకమైన దశ. ఈ నోటిఫికేషన్ జారీ తో కొత్త ఎమ్మెల్యేల జాబితా గవర్నర్ వద్దకు చేరుతుంది. దీంతో శాసన సభలో మెజారిటీ సాధించిన పార్టీ, కూటమిని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించే అధికారం గవర్నర్‌కు లభిస్తుంది. బీజేపీ ఇప్పటికే అమిత్ షా వంటి అగ్రనేతలను పర్యవేక్షకులుగా నియమించి, మే 9న ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చేసుకుంటున్న తరుణంలో ఈ నోటిఫికేషన్ విడుదల కావడం గమనార్హం. ఈ పరిణామంతో బెంగాల్‌లో కొత్త ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియ మరింత వేగవంతం కానుంది. ఈసీ నిర్ణయంతో తన పదవికి రాజీనామా చేయనని పట్టుబట్టిన మమతా బెనర్జీకి ఊహించని షాక్ తగిలింది.

## సీఎం పదవికి హిమాంత రాజీనామా.. మే 11న మూడోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం



న్యూస్ డెస్క్, 06 మే (ఇది కద నిజం): అసోం రాజకీయాల్లో కొత్త ప్రభుత్వం కొలువుదీరేందుకు అడుగుపడింది. ముఖ్యమంత్రి హిమాంత బిశ్వశర్మ తన సీఎం పదవికి రాజీనామా చేశారు. అసోం అసెంబ్లీ ఎన్నికల లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తన కేబినెట్ సహచరులతో కలిసి గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య ను కలిశారు. తన రాజీనామా లేఖను గవర్నర్‌కు అందజేయగా ఆయన దానిని ఆమోదించారు. అయితే నూతన ప్రభుత్వం కొలువుదీరేదాకా తాత్కాలిక ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించాలని గవర్నర్ ఆయనను కోరారు.

మొత్తం 126 స్థానాలున్న అసోం అసెంబ్లీలో బీజేపీ కూటమి ఏకంగా 102 స్థానాలను కైవసం చేసుకుని రికార్డు సృష్టించింది. రాజీనామా అనంతరం లోక్‌భవన్ వెలుపల మీడియాతో మాట్లాడిన హిమాంత బిశ్వశర్మ, ఈ చారిత్రాత్మక విజయం తర్వాత కొత్త ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమం మే 11 తర్వాత ఉంటుందని వెల్లడించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు. కేంద్ర పరిశీలకుల సమక్షంలో త్వరలోనే జరగబోయే బీజేపీ శాసనసభపక్ష సమావేశంలో కొత్త ముఖ్యమంత్రిని అధికారికంగా ఎంపిక చేయనున్నారు. అసోంలో వరుసగా మూడోసారి బీజేపీ అధికారాన్ని చేపట్టబోతుండటంతో అటు పార్టీ వర్గాల్లో, ఇటు ప్రజల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

## ట్రాఫిక్ జామ్‌పై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్



న్యూస్ డెస్క్, 06 మే (ఇది కద నిజం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. అయితే తన ఢిల్లీ టూర్ సందర్భంగా విమానాశ్రయం వద్ద ట్రాఫిక్ జామ్?పై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. కాన్వాయ్ కోసం ప్రజల పనులకు ఆటంకం కలిగించవద్దని స్పష్టం చేశారు. ఎదురుగా వచ్చే వాహనాలను కూడా ఆపి ఇబ్బంది పెట్టొద్దని డీజీపీ సీ.వి ఆనంద్?కు సీఎం సూచించారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించారు. సీఎం ఆదేశాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ కమిషనర్లతో డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ట్రాఫిక్ సమస్యలపై క్షేత్రస్థాయి అధికారులకు ఈ సందర్భంగా డీజీపీ పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం త్వరలో ట్రాఫిక్ బ్యూరో ఏర్పాటు చేస్తున్నట్లు డీజీపీ ప్రకటించారు. సీఎం కాన్వాయ్ వెళ్లే సమయంలో సింగిల్ లైన్ లో వాహనాలు పంపాలని, ఎయిర్ పోర్టు పరిసరాల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు డీజీపీ ఆదేశించారు.

# యుద్ధం సాకుతో పేదలను దోచుకుంటున్న బీజేపీ: సిపిఐ నిరసన




ఇది కద నిజం, రాజేంద్రనగర్:పెట్రోల్, డీజిల్ కొరతతో పాటు గ్యాస్ ధరల పెరుగుదలను నిరసిస్తూ రాజేంద్రనగర్ మండల కేంద్రంలోని బుద్వేల్ చౌరస్తాలో సిపిఐ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగరావు మరియు మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యుద్ధం పేరుతో సామాన్య ప్రజలను దోచుకుంటోందని విమర్శించారు. రాష్ట్రంలో పంటల కోత సమయంలో డీజిల్ దొరకక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పాలకులు కొరత లేదని ప్రకటిస్తున్నా ఆచరణలో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే వాణిజ్య సిలిండర్ ధరను భారీగా పెంచి రూ. 3100కు చేర్చారని, ఇప్పుడు గృహ అవసరాల గ్యాస్‌తో పాటు పెట్రోల్, డీజిల్ ధరలను కూడా పెంచేందుకు ఆయిల్ కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని, దీనివల్ల నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యుడిపై మోయలేని భారం పడుతుందని హెచ్చరించారు. అమెరికా సామ్రాజ్యవాద విధానాలను మోదీ ప్రభుత్వం వ్యతిరేకించకపోవడం వల్లే ముడి చమురు ధరలు పెరిగాయని, దేశంలో సరిపడా నిల్వలు ఉన్నాయని చెబుతున్న ప్రభుత్వం బంకుల వద్ద ప్రజలు బారులు తీరాల్సిన పరిస్థితి ఎందుకు కల్పించిందని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఏ. రియాజ్, జే. ఆనంద్ గౌడ్, విజయ ఆనంద్ గౌడ్, మునేశ్వరి, సయ్యద్ కాజా మరియు ఇతర ప్రజా సంఘాల నాయకులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

# గిరిజన బిడ్డకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి



● మేఘావత్ రవీందర్ నాయక్‌కు బంజారా సంఘం ఘన సన్మానం

ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మే6: కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో స్వతంత్ర భారతదేశ చరిత్రలో తొలిసారిగా గిరిజన బిడ్డను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా నియమించడం విశేషంగా నిలిచింది. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మేఘావత్ రవీందర్ నాయక్‌ను నియమించారు. ఈ సందర్భంగా పిట్లం మండలంలో బంజారా సోదరులు నూతన అధ్యక్షుడు మేఘావత్ రవీందర్ నాయక్‌ను షాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ నియామకంపై బంజారా నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ, గిరిజన సమాజానికి ఇది గర్వకారణమని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ పదవి దక్కినందుకు స్థానిక ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు తోటకు, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు మల్లికార్జునకు బంజారా నాయకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బంజారా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# గురువారం వాతావరణంలో మార్పులు పిడుగులతో కూడిన వర్షం.



అమరావతి,ఇది కద నిజం , మే 6: కర్ణాటక నుండి రాయలసీమ, తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు ద్రోణి విస్తరించి ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో గురువారం (07-05-26) శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉరుములతో కూడిన వర్షం పడేటప్పుడు పొలాల్లో పని చేసే రైతులు, కూలీలు, పశు కాపరులు చెట్ల కింద నిలబడరాదని హెచ్చరించారు.

మరోవైపు అల్లూరి జిల్లా జికే వీధి మండలం, పోలవరం జిల్లా చింతూరు, గుర్తేడు మండలాల్లో(03) తీవ్రవడగాల్పులు, అల్లూరి జిల్లా ముంచింగిపుట్టు, ఏలూరు జిల్లా వేలేరుపాడు, పోలవరం జిల్లా కూనవరం, వరరామచంద్రాపురం మండలాల్లో(04) వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఎండ ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఎండ తీవ్రత, ఉక్కపోత పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

బుధవారం కర్నూలు(జి) తోవిలో 41.6°C, తిరుపతి(జి) వెంటగిరిలో 41.2°C, పోలవరం(జి) చింతూరులో 41°C,అనంతపురం(జి) సలకంచెరువులో 40.7°C, నంద్యాల(జి) జూపాడు బంగ్లాలో 40.6°C, ఏలూరు(జి) కుక్కునూరు, వైఎస్సార్ కడప(జి) ఎర్రగుంట్లలో 39.9°C, మార్కాపురం(జి) కంభం, ఎన్టీఆర్(జి) విజయవాడ తూర్పు, పల్నాడు(జి) దుర్గిలో 39.8°C గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు పేర్కొన్నారు.

# పిట్లం స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గానికి సన్మానం



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మే 6: కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో బుధవారం నాడు పిట్లం స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిట్లం గ్రామ సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్ పంచాయతీ సెక్రెటరీ బలరాం వార్డ్ మెంబర్లు పాల్గొని, నూతనంగా ఎన్నికైన సంఘ నాయకులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి స్వర్ణకార సంఘం సేవలు మరింత విస్తరించాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమం సంతోషకర వాతావరణంలో ముగిసింది.

# అన్ని వర్గాల వారు స్వీయ గణనలో పాల్గొనాలి




స్వీయ గణన చేసుకునేందుకు ఇంకా 4రోజులు మాత్రమేగడువు ఉన్నందున జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత, మహిళా సంఘాలు, ఐటీ రంగ నిపుణులు ఇతర అన్ని వర్గాల వారు స్వీయ గణనలో పాల్గొని వివరాలను నమోదు చేసుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు. జనగణన 'సంబంధించి స్వీయ గణన' మే 10 వరకు అవకాశం ఉందని, మొదటి దశలో భాగంగా నిర్వహించే 'గృహ లెక్కింపు మరియు గృహ పరిస్థితుల లెక్కింపు కోసం ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యం ప్రస్తుతం అందుబాటులో ఉందన్నారు.. జిల్లా ప్రజలు తమ ఇంటి మరియు కుటుంబ వివరాలను ప్రభుత్వ అధికారిక వెబ్ పోర్టల్ https://se.census.gov.in ద్వారా స్వయంగా నమోదు చేసుకోవచ్చని, మొబైల్ ఫోన్, కంప్యూటర్ లేదా ఇంటర్నెట్ సౌకర్యం ఉన్న ఏ పరికరం ద్వారానైనా ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చని తెలిపారు.

# వెదురుపాకలో పోలేరమ్మతల్లి జాతర.. సందడి చేసిన దేవిశ్రీ ప్రసాద్!



తూర్పుగోదావరి జిల్లా రాయవరం మండలం వెదురుపాక గ్రామంలో పోలేరమ్మతల్లి జాతర ఉత్సాహంగా జరిగింది. గ్రామదేవతకు ప్రత్యేక పూజలు, సంప్రదాయ కార్యక్రమాలతో జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీ సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ జాతరలో పాల్గొని సందడి చేశారు. దేవిశ్రీ ప్రసాద్ తండ్రి, సినీ మాటల రచయిత జీ.సత్యమూర్తి స్వస్థలం వెదురుపాక కావడంతో.. ప్రతి సంవత్సరం జాతర సమయంలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామానికి వచ్చి పూజల్లో పాల్గొంటుంటారు.

ఈ ఏడాది కూడా పోలేరమ్మతల్లి జాతరకు హాజరైన దేవిశ్రీ ప్రసాద్.. గ్రామస్తులతో కలిసి మెలిసి గడిపారు. జాతరలో భాగంగా నిర్వహించిన గరగ నృత్యంలో పాల్గొన్న ఆయన.. స్థానిక కళాకారులతో కలిసి ఉత్సాహంగా నృత్యం చేసి అందరినీ అలరించారు. దేవిశ్రీ రాకతో జాతర వేడుకలకు మరింత ఉత్సాహం నెలకొంది. గ్రామస్తులు, అభిమానులు ఆయనను ఆత్మీయంగా ఆహ్వానించి సంతోషం వ్యక్తం చేశారు.

# రైతుల్లో అయోమయం కలిగించేలా ప్రతిపక్షాల తప్పుడు ప్రచారం: మంత్రి ఉత్తమ్

ధాన్యం కొనుగోళ్లపై రైతుల్లో అయోమయం కలిగించేలా ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారంతో రాద్ధాంతం చేస్తున్నాయని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు, దిగుబడిపై భారత రాష్ట్ర సమితి అసత్య ప్రచారం చేస్తోందన్నారు.

అసెంబ్లీ, లోక్‌సభ, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినప్పటికీ ఆ పార్టీ నేతలకు కనువిప్పు కలగడం లేదని ఉత్తమ్ విమర్శించారు. తెలంగాణలో దేశంలోనే రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి, కొనుగోళ్లు జరిగాయని మంత్రి చెప్పారు. ఈ రబీ సీజన్‌లో 67 లక్షల ఎకరాల్లో... 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి దిగుబడి వచ్చిందన్నారు. 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించగా... 8,575 కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.2,310 కోట్లు చెల్లించినట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు రూ.21 వేల కోట్లు కేటాయించినట్లు చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేందుకు 6,200 వాహనాల ఏర్పాటు చేశామన్నారు.

# హృదయ విదారక ఘటన.. తోపుడు బండిపై కుమారుడి శవాన్ని తీసుకెళ్లిన తండ్రి..



కరీంనగర్ జిల్లాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. జిల్లాలోని శంకరపట్నం మండలం పరిధిలో కేశవపట్నం గ్రామంలో తండ్రి తన కుమారుడి మృతదేహాన్ని తోపుడు బండిపై తీసుకెళ్లిన దృశ్యం స్థానికులను కలచివేసింది. యాకూబ్ అనే యువకుడు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. తండ్రి వీరయ్య అతడిని చెప్పులు కుట్టే దుకాణం దగ్గరికి తీసుకువచ్చి అక్కడి నుంచి ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా, మార్గమధ్యంలోనే అతడు మృతి చెందాడు. అనంతరం మృతదేహాన్ని ఇంటికి తరలించేందుకు గ్రామ పంచాయతీకి సమాచారం ఇచ్చినా స్పందన లేకపోవడంతో నిరాశ చెందిన తండ్రి తన కుమారుడి శవాన్ని తోపుడు బండిపై ఇంటికి తీసుకెళ్లాల్సి వచ్చింది. వరంగల్--కరీంనగర్ హైవే సమీపంలోనే ఇలాంటి ఘటన జరగడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసింది. అత్యవసర సమయంలో కనీస సదుపాయాలు అందుబాటులో లేకపోవడం, అధికార యంత్రాంగం స్పందించకపోవడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా ప్రాథమిక సదుపాయాల కొరత కొనసాగుతోందనే విషయాన్ని మరోసారి వెలుగులోకి తీసుకొచ్చింది.

# నేడు కార్యకర్తలకు అందుబాటులో ఉండనున్న నేదురుమల్లి



ఉమ్మడి నెల్లూరు వాకడు (ఇది కద నిజం):- నేడు అనగా 07-05-2026వతేదీ గురువారం ఉదయం తొమ్మిది గంటల నుంచి ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని వాకడు పట్టణంలోని నేదురుమల్లి నివాసంలో వెంకటగిరి నియోజకవర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్ లకు ,నేదురుమల్లి కుటుంభం అభిమానులకు అందుబాటులో ఉండనున్నారు అని వాకడువైస్సార్ కాంగ్రెస్ కార్యాలయం నుండి ప్రకటనలో తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ కు శుభవార్త చెప్పిన కేంద్రం




కొత్తపేట(ఇది కద నిజం) మే 6: విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ గెజిట్ విడుదల చేయడం హర్షణీయం అన్నారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం..ఏపి ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది 2026 జూన్ 1 నుండి విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ను ఏర్పాటు చేస్తూ అధికారిక కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయని ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందని పాలూరి తెలిపారు. ఈజోన్ ను ఈస్ట్ కోస్ట్ ,సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ల నుంచి విభజించారు. గుంతకల్, గుంటూరు,విజయవాడ డివిజన్లు కొత్త జోన్ పరిధిలోకి వస్తాయని చెప్పారు...వాల్తేరు డివిజన్ విభజించి విశాఖ డివిజన్ గా మార్పు చేస్తున్నారు ఉత్తరాంధ్ర పారిశ్రామిక వృద్ధికి రైల్వే వ్యవస్థ మరింత బలోపేతం అవుతూ రాష్ట్రాభివృద్ధికి ప్రత్యేకించి ఉత్తరాంధ్ర పారిశ్రామిక అభివృద్ధి కి దోహదపడుతుందని ఆరోపించారు..ఏపి ప్రజల విజఙప్తి మన్నించి చారిత్రాత్మక గెజిట్ విడుదల చేసిన ప్రదానమంత్రి నరేంద్రమోదీ, రైల్వే శాఖామంత్రి అశ్వనీ వైష్ణవ్ కు పాలూరి ధన్యవాదాలు తెలిపారు.

# పోలీసు కేసు నమోదు



రాజోలు (ఇది కద నిజం)మే 6: ఒంటరిగా జీవిస్తున్న ఒక విశ్రాంతి జర్నలిస్టు కు చెందిన ఒక షాపును అర్ధరాత్రి దౌర్జన్యం ఆక్రమించిన వ్యక్తులపై రాజోలు పోలీసులు కేసు నమోదు చేశారు. అంబేద్కర కోనసీమ జిల్ల తాటిపాక లో ఈ ఘటన జరిగింది. కటికి రెడ్డి నాగ వెంకట శ్రీ రామారావు అనే రిటైర్డ్ జర్నలిస్టు కి చెందిన ఒక బిల్డింగ్ ను అదే గ్రామానికి చెందిన కటికి రెడ్డి సూర్య చంద్ర రావు అనే వ్యక్తి కొంత మంది తో కలిసి ఈ నెల 2 వ తేదీ రాత్రి సమయంలో తాళాలు పగలగొట్టి ఆక్రమించడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే వ్యక్తి 2024 లో కూడా రెండు షాపుల ను అర్ధరాత్రి దౌర్జన్యంగా ఆక్రమించినట్టు బాధితుడు అన్నారు. దీనిపై అప్పటి పోలీసులు స్పందించ క పోవడంతో రాజోలు కోర్టులో సి.ఆర్.ఎల్.ఏం. పి 478/2026 ఫైల్ చేశారు .దౌర్జన్యంగా ఆక్రమించిన వ్యక్తి పై చర్యలు తీసుకోకుండా అప్పటి ఎస్. ఐ. సి. ఐ ల తో పాటు హెడ్ కానిస్టేబుల్ పైన కేసు నమోదు చెయ్యాలని బాధితుడు కోర్టును ఆశ్రయించారు .దీనిపై రాజోలు మెజిస్ట్రేట్ కోర్టు షోకాజ్ నోటీసులు జారీ చేసి జిల్లా ఎస్. పి ను దర్యాప్తు చేసి రిపోర్టు పంపమని కోర్టు ఆదేశించింది. ఇది ఇలా ఉండగా సదరు బిల్డింగ్ ను రెండేళ్ల క్రితం బ్యాంకు లావాదేవీలు లో భాగంగా జరిగిన కోర్టు దావాల్లో అమలాపురం జిల్లా కోర్టు తీర్పు లో భాగంగా బాధితుడికి అప్పజెప్పింది. కోర్టు అప్పజెప్పిన ఆస్తులు సైతం దౌర్జన్యంగా లాగేసికోవడం విశేషం.అదే వ్యక్తి మరో షాపును కూడా అక్రమించడంతో FIR నెంబరు 105 గా కేసు నమోదు చేసి ఎస్.ఐ మల్లికార్జున రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

# కడప కేంద్రీయ విద్యాలయలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు..



కడపజిల్లా(ఇది కద నిజం)మే06: కడపలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణప్రారంభం అయినట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీ మునీష్ మీనా ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రవేశాలు కేవలం కేంద్రీయ విద్యాలయ విద్యార్థులకు మాత్రమే కాకుండా,పదవ తరగతి ఉత్తీర్ణులైన స్టేట్ బోర్డ్ ఎస్ఎస్ సి మరియు ఇతర నాన్-కేవి విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు.

దరఖాస్తుల జారీ మే 5 నుండి మే10,2026 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకుజరుగుతాయన్నారు. ఎంపీసీ, బైపిసి,ఎంబైపీసీ గ్రూపులు అందుబాటులో ఉండగా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐను ఐచ్ఛిక అంశంగా ఎంపిక చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు.కేంద్రీయ విద్యాలయలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని రకాల వనరులు,వసతులు సిద్ధంగా ఉన్నాయన్నారు.ఇటీవల కొత్త నియామక ప్రక్రియ ద్వారా అర్హులైన పీజీటీ ఉపాధ్యాయులనునియమించడం జరిగిందని,తరగతులు ప్రారంభం నాటికి వారు విధుల్లో చేరబోతున్నారని, అదనపు ఫ్యాకల్టీ నియమకంతో బోధన మరింత మెరుగుగా ఉంటుందన్నారు.ఈ విద్యాలయంలో వార్షిక ఫీజు.10,000 లోపే ఉండడం, 100 శాతం డిజిటల్ క్లాస్‌రూమ్స్,ఆధునిక ప్రయోగశాలలు,అటల్ టింకరింగ్ ల్యాబ్, అనుభవజ్ఞులైనఉపాధ్యాయులతో కెరీర్ గైడెన్స్ వంటి అదనపు సదుపాయాల కల్పన ద్వారా విద్యార్థులకు ప్రత్యేక నైపుణ్యాలు పెంపొందిస్తున్నామన్నారు.మొత్తం 40 సీట్లు మాత్రమే అందుబాటులో ఉండగా,సీట్ల కేటాయింపులో సీబీఎస్ఈ విద్యార్థులకు ప్రథమ ప్రాధాన్యతఇవ్వబడుతుందని,అనంతరం స్టేట్ బోర్డ్ విద్యార్థులకు అవకాశం కల్పిస్తారన్నారు.మరిన్ని వివరాల కోసం 7036156284 లేదా 08562-225661 నంబర్లను సంప్రదించవచ్చని,అలాగే పాఠశాల అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని ప్రిన్సిపాల్ మునీష్ మీనా ఆ ప్రకటనలో పేర్కొన్నారు..



# సినిమా న్యూస్

## స్టార్‌డమ్ కోసం

### తప్పుడు నిర్ణయాలు తీసుకోను



తమిళ చిత్రం '96'లో త్రిష (జాను) చిన్నప్పటి పాత్రతో కుర్రకారు మనసు గెలుచుకున్న నటి గౌరి కిషన్. కేవలం ఆ ఒక్క సినిమాతోనే ఓవర్‌నైట్ స్టార్‌డమ్ తెచ్చుకున్న ఈ బ్యూటీ, ప్రస్తుతం తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో వరుస ప్రాజెక్టులు చేస్తూ బిజీగా ఉంది. తెలుగులో 'జాను' సినిమాలో సమంత చిన్నప్పటి వెర్షన్ పోషించి మెప్పించిన గౌరి, గతేడాది 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' చిత్రంతో ప్రేక్షకులను పలకరించింది. సినిమాల్లో నటిస్తూనే, వ్యక్తిగత జీవితంలో తనపై వచ్చే విమర్శలకు ధైర్యంగా సమాధానమిస్తూ నిత్యం వార్తల్లో నిలుస్తుంటుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న గౌరి తన కెరీర్ ఎదుగుదల, సినిమాల ఎంపిక గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. "నాకు నచ్చని విషయాలకు కాదు అని చెప్పడానికి నేను ఎప్పుడూ వెనుకాడను. నా ప్రతి "కాదు" వెనుక ఒక బలమైన కారణం ఉంటుంది" అని ఆమె స్పష్టం చేసింది.

గౌరి తన అనుభవాన్ని వివరిస్తూ.. "ఒకసారి కేవలం డబ్బు ఆశ చూపి నాకు ఒక చిన్న పాత్రను ఆఫర్ చేశారు. ఆ డబ్బు తీసుకుంటే అప్పటికి బాగుండేదేమో కానీ, ఆ పాత్ర చేసినందుకు కలిగే పశ్చాత్తాపం నా జీవితాంతం ఉండిపోయేది. అందుకే ఆ సినిమాకు నిర్మొహమాటంగా 'నో' చెప్పాను. డబ్బు కంటే కూడా చేసే పాత్రకు విలువ ఉండాలని నేను నమ్ముతాను" అని చెప్పింది. స్టార్‌డమ్ కోసం తప్పుడు నిర్ణయాలు తీసుకోనని, తనకు నచ్చిన, తన కెరీర్‌కు ఉపయోగపడే ప్రాజెక్టులనే ఎంచుకుంటానని గౌరి పేర్కొంది. తాను ఎక్కడున్నా, ఎంతమందిలో ఉన్నా తన మనసులోని మాటను నిర్భయంగా బయటపెడతానని, తనను తక్కువ చేసి చూసే వారికి స్ట్రాంగ్ కౌంటర్ ఇవ్వడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని ఈ చిన్నది నిరూపించింది. ప్రస్తుతం ఆమె చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## 'ఎల్లమ్మ'లో బిగ్ ట్విస్ట్

జబర్దస్త్ కమెడియన్‌గా కెరీర్ ప్రారంభించి, తన మొదటి సినిమా 'బలగం'తో దర్శకుడిగా జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న వేణు యెల్దండి ఇప్పుడు తన రెండో ప్రాజెక్టుపై ఫుల్ ఫోకస్ పెట్టారు. తెలంగాణ మట్టి వాసనతో కూడిన ఎమోషనల్ కథలను తెరకెక్కించడంలో దిట్ట అనిపించుకున్న వేణు, తన తదుపరి చిత్రం 'ఎల్లమ్మ' కోసం ఒక భారీ స్కెచ్ వేశారు. ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో హాట్ టాపిక్‌గా మారుతోంది. ఈ సినిమాలో అందరినీ ఆశ్చర్యపరిచే విషయం ఏంటంటే.. టాలీవుడ్ టాప్ మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీ ప్రసాద్ ఇందులో హీరోగా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సినిమాపై అంచనాలను ఆకాశానికి తీసుకెళ్లాయి. అందులోనూ డిఎస్పీ ఇందులో ఒక పవర్‌ఫుల్ పర్శి పాత్రలో కనిపించబోతున్నాడు. వేణు మార్క్ ఎమోషన్స్, డిఎస్పీ ఎనర్జీ తోడైతే సినిమా రేంజ్ మరోలా ఉంటుందని అభిమానులు భావిస్తున్నారు. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనే దానిపై గత కొద్ది రోజులుగా పెద్ద చర్చే నడిచింది.



మొదట సాయి పల్లవి, ఆ తర్వాత కీర్తి సురేష్, శ్రీలీల, భాగ్యశ్రీ బోర్సే వంటి స్టార్ హీరోయిన్ల పేర్లు పరిశీలనలోకి వచ్చాయి. కానీ, తాజా సమాచారం ప్రకారం.. మృణాల్ ఠాకూర్ ఈ క్రేజీ ఆఫర్‌ను దక్కించుకున్నట్లు తెలుస్తోంది. వేణు చెప్పిన కథ తన పాత్రలోని డెప్త్ నచ్చడంతో మృణాల్ వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందట. దాదాపు మృణాల్ ఫైనల్ అయిపోయినట్లు సమాచారం. సీతారామం, హాయ్ నాన్న వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మృణాల్.. వేణు దర్శకత్వంలో ఎలా కనిపిస్తుందో చూడాలని అందరూ ఆసక్తిగా ఉన్నారు. మృణాల్ ఎంపికపై సోషల్ మీడియాలో నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఈ కాంబినేషన్ చాలా ఫ్రెష్‌గా ఉంటుందని అంటుంటే, మరికొందరు మాత్రం ఈ జోడీ సెట్ అవుతుందా? అని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా, తన మొదటి సినిమాతోనే సంచలనం సృష్టించిన వేణు, ఈసారి కూడా ఏదో ఒక మ్యాజిక్ చేస్తాడనే నమ్మకంతో మేకర్స్ ఉన్నారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది.

## గెట్ రెడీ టైగర్స్

### 'గాడ్ ఆఫ్ వార్' వస్తున్నాడు



టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ హీరోగా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో భారీ చిత్రం రాబోతుంది. ఇన్నాళ్లు ఈ సినిమాకు సంబంధించి ఎలాంటి అధికారక ప్రకటన రాలేదు కానీ సోషల్ మీడియాలో క్రేజ్ ఓ రేంజ్ లో ఉంది. ఆ హైప్ ను మరింత పెంచుతూ ప్రాజెక్ట్‌కు సంబంధించి అనౌన్స్మెంట్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు మేకర్స్. ఈ సినిమాకు గాడ్ ఆఫ్ వార్ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు సమాచారం.

మే 20న ఎన్టీఆర్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈ సినిమాకు సంబంధించిన ఒక ప్రత్యేక అనౌన్స్‌మెంట్ వీడియోను విడుదల చేయాలని త్రివిక్రమ్ అండ్ టీమ్ భావిస్తోంది. దీని కోసం ఇప్పటికే సన్నాహాలు కూడా మొదలయ్యాయి. ఈ వీడియో ద్వారా సినిమా కాన్సెప్ట్‌ను లేదా ఎన్టీఆర్ లుక్‌ను పరిచయం చేసే అవకాశం ఉంది. అయితే ఈ వీడియో విడుదల అనేది పూర్తిగా విజువల్ ఎఫెక్ట్స్ హై స్టాండర్డ్ వాల్యూస్ తో రెడీ చేస్తున్నారట. ప్రస్తుతం ఈ వీడియోకు సంబంధించిన గ్రాఫిక్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మే 20వ తేదీ లోగా విఫెక్ట్స్ పనులు ఫినిష్ చేసుకుని క్వాలిటీ చెక్ చేసుకుని ఎన్టీఆర్ అండ్ త్రివిక్రమ్ నుండి గ్రీన్ సిగ్నల్ వస్తే బర్త్ డే కానుకగా రిలీజ్ చేయాలనీ భావిస్తున్నారు. ఒకవేళ ఏవైనా సాంకేతిక కారణాల వల్ల ఆలస్యమైతే మాత్రం అనౌన్స్‌మెంట్ పోస్టర్‌తో సరిపెట్టే అవకాశం ఉంది. ఎన్టీఆర్ అభిమానులు మాత్రం తమ అభిమాన హీరో మరియు త్రివిక్రమ్ కాంబో నుంచి రాబోతున్న ఈ 'గాడ్ ఆఫ్ వార్' అప్‌డేట్ కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.

## స్పిరిట్ రిలీజ్‌పై

### అదిరిపోయే అప్డేట్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న వరుస ప్రాజెక్టులలో 'స్పిరిట్' ఒకటి. సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న ఈ హై-వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ రిలీజ్ కోసం ఫ్యాన్స్ ఎంతో ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా.. గత కొద్ది రోజులుగా ఈ సినిమా వాయిదా పడినట్లు వార్తలు వస్తున్నాయి. బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ నటిస్తున్న ూఎజ63 ఈద్ కానుకగా 2027 మార్చి 5న రాబోతున్నట్లు ప్రకటించారు. అయితే ప్రభాస్ స్పిరిట్ కూడా 2027 మార్చి 5న రిలీజ్ కావాల్సి ఉండగా సల్మాన్ కోసం ఈ చిత్రం వాయిదా వేస్తున్నట్లు వార్తలు వచ్చాయి.

దీంతో తాజాగా స్పిరిట్ రిలీజ్‌పై అప్డేట్ ఇచ్చాడు ప్రభాస్ పీఆర్ఓ. ఈ మేరకు.. "స్పిరిట్' చిత్ర నిర్మాతలు అధికారికంగా స్పష్టం చేశారు.. ఈ చిత్రం అనుకున్న ప్రకారమే శరవేగంగా చిత్రీకరణ జరుగుతుంది. 5 మార్చి 2027న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.. ఎటువంటి వాయిదా లేదు' అంటూ ఓ పోస్టర్ షేర్ చేశాడు. ప్రజెంట్ ఇందుకు సంబంధించిన అప్డేట్ వైరల్ అవుతుండగా.. ప్రభాస్ ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. కాగా.. ఈ చిత్రంలో త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తుంది.

